# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 265
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
జూలై 24, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

## భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- కలెక్టరేట్‌లో తహసీల్దార్లతో సమీక్ష సమావేశం



- హనుమకొండ కలెక్టర్‌గా తనదైన ముద్ర
- నిస్వార్థ సేవలకు నిలువెత్తు రూపం
- పాలనలో ఖచ్చితత్వం ఆమె నైజం
- వ్యవసాయం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- పనుల్లో పరుగులు పెట్టిస్తున్న యువ అధికారి

# సామాన్యుల స్నేహ హస్తం శబరీష్



ప్రభుత్వ పథకాలు, వ్యవస్థలపై ఆమెకు ఎనలేని మక్కువ. నిస్వార్ధ సేవలకు ఆమె నిలువెత్తు సాక్ష్యం. పాలనలో కచ్చితత్వం ఆమె నైజం. ప్రణాళికతో పనులను చక్కబెట్టడంలో ఆమెది అందె వేసిన చేయి. ఆమె జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం. నొప్పించక..తానొవ్వక అన్నట్లుగా వ్యవహరిస్తూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న ఆమే.. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్. 2017 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన స్నేహా శబరీష్ జూన్ 13న హనుమకొండ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి పాలనను గాడిలో పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తూ హడలెత్తిస్తున్నారు. వ్యవసాయం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేశారు. అదే విధంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. అక్రమార్కులకు వణుకు పుట్టిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెంపునకు కృషి చేస్తున్నారు. మహిళల్లో చైతన్యం తెచ్చేందుకు పాటుపడుతున్నారు. రేషన్ కార్డుల జారీని విజయవంతం చేశారు. పాలనపై పట్టు బిగిస్తున్న స్నేహా శబరీష్ అనతి కాలంలోనే జిల్లా ప్రజల మన్ననలు చూరగొన్నారు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..

## ఆర్ఎన్ఐ లేని పత్రికలపై వేటు

### త్వరలో డీపీఆర్వోలకు ఉత్తర్వులు

ఆర్ఎన్ఐ లేని పత్రికలపై వేటుకు ప్రభుత్వం సిద్ధపడింది. ఇందుకు రంగం సిద్ధమైంది. టీఈఎల్ నెంబర్ లేకుండా పత్రికల్లో ఊహాజనిత వార్తలు రాసే వారిపై చర్యలు తీసుకోవాలని భారత ప్రెస్ రిజిస్ట్రేషన్ జనరల్ (పీఆర్జీఐ) రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖకు ఆదేశాలు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అసంఖ్యాకంగా ఉన్న పీడీఎఫ్ పత్రికలు సోషల్ మీడియా ద్వారా ఫేక్ వార్తలు సృష్టిస్తున్నాయని, వీటిపై చర్యలు తీసుకోవాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణ జిల్లా సీనియర్ పాత్రికేయులు ఎస్. నరహరి నాగేశ్వర ప్రసాద్ పీఆర్జీఐకి ఫిర్యాదు చేశారు. దీనిపై లోతుగా అధ్యయనం చేసి ఆర్ఎన్ఐ లేని పత్రికలపై వేటు వేయాలంటూ కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఇక ముందు ఆర్ఎన్ఐ లేని పత్రికల వార్తలను ప్రామాణికంగా తీసుకోవద్దని తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలకు వెనుకాడొద్దంటూ ఉత్తర్వులు జారీచేసింది. ఆర్ఎన్ఐ లేని పత్రికల పూర్తి సమాచారాన్ని సదరు జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారులు సేకరించి రాష్ట్ర కార్యాలయాలకు పంపాలని ఆదేశాలు జారీ చేశారు.

–వరంగల్ వాయిస్, వరంగల్



8లో..

## చెతలో.. చెతేత్తే ఆటో

- ఖమ్మంలో మూలుగుతున్న డోర్నకల్ ఆటో
- రిపేర్ కోసం వెళ్లి రెండేళ్లుగా అక్కడే
- అసలు ఉందా.. అమ్ముకున్నారా అని ప్రజల డౌట్
- అనారోగ్యం పాలైన ఆటో మౌన లేఖ



8లో..

## ఉగ్ర గోదావరి

- పరివాహక ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన
- ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలంటూ ఆదేశం

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, జూలై 24, 2025

# సామాన్యుల.. స్నేహ హస్తం



- ఆదర్శ కలెక్టర్ స్నేహా శబరీష్
- హనుమకొండ కలెక్టర్ గా తనదైన ముద్ర
- నిస్వార్థ సేవలకు నిలువెత్తు రూపం
- పాలనలో ఖచ్చితత్వం ఆమె నైజం
- వ్యవసాయం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- పనుల్లో పరుగులు పెట్టిస్తున్న యువ అధికారి

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో హనుమకొండ కలెక్టర్ స్నేహా శబరీష్ తనదైన ముద్ర ప్రదర్శిస్తున్నారు. నిరుపేదలకు స్నేహ హస్తం అందిస్తూ అందరిచేత శబాష్ అనిపించుకుంటున్నారు. ప్రణాళికతో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారు. జిల్లాలో క్రీడా పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. ఎరువుల కొరత లేకుండా చూస్తున్నారు. రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతికి పాటుపడుతున్నారు. క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తూ సమర్థవంతంగా పూర్తి చేసేందుకు కావాల్సిన సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఆగుతూ సాగుతున్న రెండు పడక గదుల ఇళ్లను పూర్తి చేయిస్తున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. పేదోళ్ల కలలు సాకారం చేస్తున్నారు.



### ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక దృష్టి..

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కలెక్టర్ స్నేహా శబరీష్ ప్రత్యేక దృష్టి సారించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. రేషన్ కార్డుల వెరిఫికేషన్ పూర్తి చేసి కార్డులు జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

### పరిరక్షణపై దృష్టి

అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడడంలో చొరవ చూపారు. వాటిని కాపాడి భవిష్యత్ తరాలకు అందిస్తున్నారు. ఆలయ భూములను పరిరక్షిస్తున్నారు. కబ్జాలకు గురైన దేవాలయాల భూములను కాపాడుతున్నారు. పచ్చదనాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఎంతో కాలంగా నిలిచిపోయిన కాజీపేట ఆర్వోబీ నిర్మాణ పనులను వేగవంతం చేశారు. ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ మెరుగైన వైద్యం అందించేందుకు కావాల్సిన సలహాలు, సూచనలు అందిస్తున్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్నారు. విద్యా వ్యవస్థలోని లోపాలపై దృష్టి సారించిన కలెక్టర్ పాఠశాలల పనితీరును మెరుగు పరిచారు. తాగునీటి వసతి కల్పించడంతోపాటు టాయిలెట్ల నిర్మాణాలు పూర్తి చేశారు. పర్యాటక రంగానికి ప్రాధాన్యతనిస్తున్నారు. భద్రకాళి చెరువు పూడిక తీత పనులు తుది దశకు చేరుకున్నాయి.

### నిరంతర కృషి..

ప్రజా సమస్యల పరిష్కారానికి కలెక్టర్ స్నేహా శబరీష్ నిరంతరం పనిచేస్తున్నారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను అర్థం చేసుకుని పరిష్కరిస్తున్నారు. సీనియర్ సిటిజన్లలో ప్రేమను పంచుతున్నారు. బాలల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల హాజరు శాతం పెంచడంతోపాటు వారిలో జవాబుదారీ తనం పెంచేందుకు కృషి చేస్తున్నారు. ఉపాధిహామీ పనుల్లో భాగంగా చెరువులు, కాలువల పూడిక తీత పనులను పూర్తి చేయించారు. మహిళలు ఉత్సహంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. సమసమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలంటూ పిలుపునిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఉద్యోగులు, సిబ్బందిలో వనుకు పుట్టిస్తున్నారు. పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ముందుకెళ్తున్నారు. అజాగ్రత్తగా ఉంటే ఉపేక్షించేది లేదంటూ హెచ్చరిస్తున్నారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలంటూ సూచిస్తున్నారు.



















### ఆదర్శ అధికారి..

హనుమకొండ కలెక్టర్ స్నేహా శబరీష్ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించాలన్న లక్ష్యంతో ఖమ్మంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) గా విధులు నిర్వహిస్తున్నప్పటికీ కాన్పు కోసం ప్రభుత్వ ఆస్పత్రిలో చేరి పండంటి ఆడశిశువుకు జన్మనిచ్చి అందరి మన్ననలను చూరగొన్నారు. 2017 బ్యాచ్ కు చెందిన ఆమె ఖమ్మం అడిషనల్ కలెక్టర్ గా, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ గా విధులు నిర్వహించారు. 2024 మార్చిలో ఆసిఫాబాద్ కలెక్టర్ గా పోస్టింగ్ ఇచ్చారు. ఒక్క రోజులోనే మళ్లీ జీహెచ్ఎంసీకి బదిలీ చేశారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ గా పనిచేస్తున్న స్నేహా శబరీష్ కు పదోన్నతి కల్పించి హనుమకొండకు బదిలీ చేశారు. జూన్ 13న హనుమకొండ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ స్నేహా శబరీష్ భర్త శబరీష్ ములుగు జిల్లా ఎస్పీగా పనిచేస్తున్నారు. ఈ దంపతులు ఎక్కడ పని చేసినా పేదల సంక్షేమానికి పెద్ద పీట వేయడంతోపాటు వారికి అండగా నిలిస్తున్నారు. ప్రజా సేవకే అంకితమవుతున్న ఈ యువ దంపతులంటే ప్రజలకు ఎనలేని గౌరవం.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

గురువారం, జూలై 24, 2025

# కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి
- వివిధ పార్టీల నుంచి సీపీఐలో భారీ చేరికలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బాలసముద్రంలోని అంబేద్కర్ నగర్, జితేందర్ నగర్ కు చెందిన వివిధ పార్టీల వారు 100 కుటుంబాలు సీపీఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీపీఐలో చేరిన వారికి రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. సీపీఐలో చేరిన వారిలో ఎర్ర చంద్రమౌళి, లింగాల ఇమ్మానియాల్, డక్క ప్రభాకర్, బుర్రి విజయ్ కుమార్, కంకణాల దేవేందర్, గాజుల జగన్నాథం, పెండాల రవికుమార్, గాజుల సంపత్, గాజె కుమార స్వామి, చెడుపల్లి పరశురామ్, గణిపాక రజిన్ కుమార్, ఎర్ర రూప, హర్షం సమ్మక్క, చెడుపల్లి నిర్మల, గణిపాక స్వరూప, కేతురి సాంబ వారితో పాటు 100 కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎదునూరి వెంకట్రాజం, బత్తిని సదానందం, కొట్టేపాక రవి, వేల్పుల సారంగపాణి, గుంటీ రాజేందర్, మాలోత్ శంకర్, కొట్టే వెంకటేష్, అలువాల రాజు, కోడెపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పెద్ది వెంకటయ్యను సన్మానించిన జంగా రాఘవ రెడ్డి

**వరంగల్ వాయిస్, కాజీపేట :** సమాజంలోని సామాజిక రుగ్మతల్ని తొలగించడానికి ఎన్నో నాటికలను రచనలను రచించిన వ్యక్తి డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్ అని తెలంగాణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. కాజీపేట మండలం మడికొండకు చెందిన కాకతీయ యూనివర్సిటీ, ఆర్ట్స్, సైన్సు కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్ తాను రచించిన విశ్వవీణ కవిత సంపుటిని గురువారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పెద్ది వెంకటయ్య గౌడ్ ను జంగా రాఘవ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ది వెంకటయ్య ప్రసిద్ధ కవిగా తెలుగు సాహిత్య లోకంలో తనదిన ముద్ర వేసుకున్నారని, స్పందన కళానికేతన్ సంస్థను స్థాపించి సాహిత్య కార్యక్రమాల్ని సమాజంలోని సామాజిక రుగ్మతల్ని తొలగించడానికి ఎన్నో నాటికలని రచించిన పెద్ది వెంకటయ్య గౌడ్ ను సన్మానించడం ఆనందంగా ఉందని ఇలాంటి రచనలు మరెన్నో రచించాలని కోరుతూ వారికీ హృదయపూర్వక ఆభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, యాదవ రెడ్డి, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.



## చెన్నారావుపేటలో అనధికారిక మీసేవ కేంద్రం

### ఫిర్యాదుపై స్పందించని జిల్లా అధికారులు




**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** గత రెండు నెలలుగా ఐస్ క్రీమ్ కంపెనీ పక్కన ఉన్న పెంకుటింట్లో అనధికారిక మీసేవ కేంద్రాన్ని నడుపుతున్నారని, ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చినా ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోవడం లేదని అధికారిక చెన్నారావుపేట మీసేవ నిర్వాహకుడు పెరుగు కృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అనధికారిక మీసేవ కేంద్రం (వన్ స్టాప్ సెంటర్ – ఓఎస్ఎస్) పల్లె సమగ్ర కేంద్రానికి సంబంధించింది. అక్కల్చడ గ్రామానికి చెందిన పాలడుగుల సావిత్రికి చెందిన ఈ ఓఎస్ఎస్ సెంటర్ కోడ్ నెంబర్ 213104–1ను, ప్రస్తుతం చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఇళ్ల రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి రెండు నెలల నుంచి అనధికారికంగా నడిపిస్తున్నట్లు కృష్ణమూర్తి తెలిపారు. ఈ విషయమై ఈ నెల 7న ప్రజావాణిలో డీఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారికి వినతిపత్రం అందజేసి, ఆ ఓఎస్ఎస్ పల్లె సమగ్ర కేంద్రాన్ని చెన్నారావుపేట నుంచి అక్కల్చడ గ్రామానికి తరలించవలసిందిగా కోరగా, ఇంతవరకు సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు స్పందించి ఆ ఓఎస్ఎస్ మీసేవ కేంద్రాన్ని అక్కల్చడ గ్రామానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని కృష్ణమూర్తి కోరారు.

## కృష్ణమాచార్య సిద్ధాంతికి "జ్యోతిష్య గణకాచార్య" బిరుదు




**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రధా అర్చకులు, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, యాదాద్రి దేవస్థానంల ఆస్థాన సిద్ధాంతి అయిన శ్రీమాన్ తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతికి "జ్యోతిష్య గణకాచార్య" బిరుదు ప్రదానం చేసి పరాశరా అకాడమీ ఆఫ్ ఆస్ట్రలాజికల్ సైన్స్, హైదరాబాద్ సంస్థ ఘనంగా సన్మానించింది. అకాడమీ నిర్వాహకులు డా. నాగులపల్లి మహేశ్ చందర్ భరద్వాజ్ రచించిన "సనాతన ధర్మం – జ్యోతిష్యం" 23వ పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా బుధవారం రాత్రి త్యాగరాయ గాన సభలో జరిగిన ఈ వేడుకలో జనగామ సిద్ధాంతికి ఈ బిరుదు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి శృంగేరీ పీఠం ఆస్థాన జ్యోతిష్య విద్వాంసులు డా. శంకరమంచి రామకృష్ణ శాస్త్రి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు డా. సి.వి. సుబ్రహ్మణ్యం, గౌరవ అతిథిగా శృంగేరీ జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంక శర్మ పాల్గొన్నారు. శృంగేరీ ఉభయ తెలుగు రాష్ట్రాల సంచాలకులు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య "సనాతన ధర్మం – జ్యోతిష్యం" పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. వక్తలందరూ "జ్యోతిష్య గణకాచార్య" బిరుదాంకితులైన కృష్ణమాచార్య సిద్ధాంతి ప్రతిభా పాటవాలను అభినందిస్తూ ప్రసంగించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించిన పి. మోహన్ కుమార్ గాంధీ సభికులను రంజింపచేశారు. జనగామ సిద్ధాంతి సంపత్కుమార కృష్ణమాచార్యకు "జ్యోతిష్య గణకాచార్య" బిరుదు ప్రదానం జరగడం పట్ల చిన్న జీయర్ స్వామి శుభాశీస్సులు అందించారు. దేవాలయాల ప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు అనేక మంది సందేశాల ద్వారా, ప్రత్యక్షంగా కలిసి అభినందనలు తెలుపుతూ సన్మానాలు చేస్తున్నారు. ఈ అభినందన కార్యక్రమం ఈ రోజు ఉదయం నుంచి కొనసాగుతోంది. తనను గుర్తించి బిరుదు ప్రదానం చేసిన పరాశరా అకాడమీ ఆఫ్ ఆస్ట్రలాజికల్ సైన్స్, హైదరాబాద్ సంస్థ నిర్వాహకులకు సిద్ధాంతి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గూడెపు మొగిలయ్య



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన గూడెపు మొగిలయ్యను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యాధికుడిగా, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం క్రియాశీలకంగా పనిచేస్తున్న గూడెపు మొగిలయ్యకు సముచిత స్థానం దక్కిందని పలువురు అభినందించారు. తనపై నమ్మకంతో ఈ పదవిని ఇప్పించిన హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబుకు రుణపడి ఉంటానని గూడెపు మొగిలయ్య తెలిపి ప్రణవ్ బాబు, గొర్రె మహేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గూడెపు సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి భిక్షపతి, విష్ణుదాసు వంశీధర్ రావు, డాక్టర్ మౌటం కుమారస్వామి', మాజీ ఎంపీపీలు తడుక శ్రీకాంత్, మాట్ల రమేష్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి, చెరిపెల్లి రామచంద్రంలకు, వ్యవసాయ మార్కెట్ పాలకవర్గానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు, గూడెపు మొగిలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## తాత ఆశయాలను కొనసాగిస్తా

### వొడితల రాజేశ్వర్ రావుకు ప్రణవ్ ఘన నివాళి



**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** స్నేహశీలి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 14 వర్ధంతిని హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడిగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని, వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ విద్య, వైద్య విషయంలో ముందుండి పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించి నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన పైండ్ల సాంబయ్య (60) అనారోగ్యంతో ప్రతిభ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ విషయం తెలిసిన ఆయన కుమారుడు పైండ్ల మహేష్‌కు చెందిన 2005 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు పెద్దకోడపాకలోని వారి ఇంటికి చేరుకున్నారు. సాంబయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతేకాకుండా, మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తూ రూ. 30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసి శ్రావణ్ కుమార్, రంగు రాజేష్, కోగిల సుమన్, పెద్ద సుమన్, తిరుపతి, అశోక్, వెంకటేష్, పైండ్ల భాను, నరేష్, కర్ణాకర్, మోరె సుమన్ తో పాటు పలువురు మిత్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవిష్యత్ ఆశాకిరణం కేటీఆర్

## మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఉద్యమ నేత, తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తున్న కేటీఆర్, తెలంగాణకు భవిష్యత్ ఆశాకిరణం అని కొనియాడారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేటీఆర్ నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు సైతం నిర్వహించామని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రధాన కూడళ్లలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కటింగ్, అన్నదానం, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, సీనియర్ నాయకులు తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, జానకిరాములు, సల్వాజీ రవీందర్‌రావు, ఇమ్మడి రాజు, సదాంత్, కోటిలింగం, కోటేశ్వర్ రావు (చిన్న), సౌరం రఘు, యాకుబ్, మహేందర్, దేవమ్మ, భిక్షపతి, గౌస్ ఖాన్, బచ్చు అనిల్ కుమార్, ఉదిత్, కిషోర్, యువ నాయకులు ఆర్మే నరేంద్ర, మంద సృజన్, తెలంగాణ శ్రవణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ యువ తరానికి మార్గదర్శి

## మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, పోచమ్మ మైదాన్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మ మైదాన్‌లో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యుడు నన్నపునేని నరేందర్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వేదికపై ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ, "కేటీఆర్ కేవలం నాయకుడే కాకుండా, ఈ తరం యువతకి మార్గదర్శి. ఆయన దూరదృష్టి, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత, ప్రతి రంగానికీ అందించిన ప్రోత్సాహం రాష్ట్ర అభివృద్ధికి మేలుకొలిపోతున్న శుభసూచకం. ప్రజల మన్ననలు పొందిన నేత మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇంఛార్జిలు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ దిక్సూచి కేటీఆర్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేయడానికి ఉన్నతమైన పదవులలో రాణించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆకాంక్షించారు. నవతరానికి మార్గదర్శి, బంగారు తెలంగాణ దిక్సూచి, నేటి యువతకు ఆదర్శప్రాయుడు కేటీఆర్ అని ఆయన కొనియాడారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా, డివిజన్‌లోని సీఆర్‌సీ సెంటర్ వద్ద డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేకును కట్ చేసి ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యదర్శి వనం కుమార్, కన్వీనర్లు మరుపల్ల గౌతం, శెట్టి మోహన్, కుందె రాజు, బీర రమేష్, తొటం నరసింహ, గోనె మధు, పోలె పాకమల్లేశం, వెల్పుగొండ నర్సింగం, చింతపట్ల ప్రశాంత్, నరిగె సధానందం, నామాల అరవింద్, కనుకుంట్ల వంశీ కుమార్, ఖలీల్, ఆకుతోట శ్రీనివాస్, మహిళా నాయకురాళ్లు ఆవునూరి సునీత, నంద కొమురమ్మ, అను జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 5వ డివిజన్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ సూచనల మేరకు, 5వ డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండగ సాగర్, దాసరి సమ్మన్న, అరవింద్, రమేష్ నాయక్, నారాయణగిరి రాజు, మూల ప్రభాకర్, తాడిశెట్టి రాము, ప్రభాకర్, రవి, భార్గవ్, టీవీ వెంకన్న, ఎర్రోజు భాస్కర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాయంపేటలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా గురువారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శాయంపేట మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు గాదె రాజేందర్, మేకల వెంకటేశ్వర్లు, సవాసి రమేష్, లక్ష్మణ్, గంట శ్యాంసుందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మొహిబుద్దిన్, మాజీ సర్పంచులు వలపదాస్ చంద్రమౌళి, పోతు రమణారెడ్డి, చింతనిప్పుల భద్రయ్య, గడిపే విజయ్, దైనంపల్లి సుమన్, కొమ్ముల శివ, చెన్నబోయిన అజయ్, విద్యాసాగర్, నర్ర రాజు, అట్ల తిరుపతి, రంగు మహేందర్, కుసుమ రమేష్ , కోల మచ్చయ్య, రాజ మహమ్మద్, సదాశివరెడ్డి, ఆదిరెడ్డి, నారాయణరెడ్డి, ప్రభాకర్, వైద్యుల సాంబరెడ్డి, మస్కి సుమన్ ,నాగరాజు, రేణిగుంట్ల సంతోష్, ఎండీ పాషా, వినయ్, శ్రీను, సునీల్, శివ, మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో ..



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు భూపాలపల్లిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన గండ్ర వెంకట రమణా రెడ్డి స్వయంగా రక్తం దానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత, గండ్ర జ్యోతి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా గణపురం మండలం, చెల్పూర్ గ్రామంలోని బస్ స్టాండ్ సెంటర్‌లో మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లోనూ వీరు పాల్గొన్నారు. అక్కడ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ నెల 27న కేటీఆర్ భూపాలపల్లి నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

# కేటీఆర్ ఒక రోల్ మోడల్

## బీఆర్ఎస్ రాష్ట్ర నేత రాకేష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఇచ్చిన పిలుపు మేరకు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా వరంగల్ రీజినల్ లైబ్రరీలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న 100 మంది విద్యార్థులకు, నిరుద్యోగులకు వివిధ పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్, కుర్చీలు, స్టడీ ప్యాడ్స్, ఫ్యాన్లు, లైబ్రరీకి ఉపయోగకరమైన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అధికారం, ప్రభుత్వాలు వస్తూ పోతూ ఉంటాయని, కానీ కేటీఆర్ కార్యకర్తల్లో, అభిమానుల్లో నింపిన స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శాన్ని అందిస్తుందని అన్నారు. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గులాబీ సైనికులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరో ప్రజల జీవితాల్లో "స్మైల్స్" నింపుతాయని పేర్కొన్నారు. పదేళ్ల ఐటీ, పురపాలక శాఖ మంత్రిగా తెలంగాణ అభివృద్ధిపై కేటీఆర్ తనదైన ముద్ర వేశాడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎలీషా, సీనియర్ నాయకులు దేవయ్య, కొడారి రవి, వాసు, శివ, బీఆర్ఎస్ యువ నాయకులు ప్రశాంత్, లక్ష్మణ్, కుంచల భాస్కర్, పిన్నింటి విజయ్, పురుషోత్తం యాదవ్, నరేష్, గువ్వ రాజేష్, పల్లవు, అశోక్, హరీష్ గౌడ్, రజినీకాంత్ యాదవ్, భవాని, జ్యోతి, బిజిలి రాజ్, శివ, ఓంకార్, కర్నాకర్ రెడ్డి, మురళి, వంశీ, క్రాంతి పాల్గొన్నారు.

# కేయూలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ..



**వరంగల్ వాయిస్, కేయూ:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యుడు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొక్కలు నాటారు. "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ లైబ్రరీ ఆవరణలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, ఇన్‌ఛార్జ్ జట్టి రాజేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాలమాకుల కొమురయ్య, అర్జున్, రూరల్ కోఆర్డినేటర్లు ఆరూరి రంజిత్, లంక రాజగోపాల్, గండ్ర కోట రాజేష్ యాదవ్, పోచంపల్లి రఘుపతి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి, కందికొండ తిరుపతి, యూనివర్సిటీ నాయకులు పస్తం అనిల్, రాసూరి రాజేష్, చిర్ర ప్రకాష్ గౌడ్, అక్షిత్, మహేష్ ముదసిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేయూ భూములను పరిరక్షించండి

## ◆ ఐక్య విద్యార్థి సంఘాల వినతి



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ భూముల పరిరక్షణకు ఏఐఎఫ్‌డీఎస్, డీఎస్‌ఏ, బీఆర్‌ఎస్‌వీ, ఎస్‌ఎస్‌యూ, బీఎస్‌ఎఫ్ వంటి ఐక్య విద్యార్థి సంఘాలు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి వినతిపత్రం సమర్పించాయి. యూనివర్సిటీలో జరిగిన పబ్లిక్ హియరింగ్‌లో ఈ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, డీఎస్‌ఏ రాష్ట్ర కో–కన్వీనర్ మున్నా గణేష్, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, బీఆర్‌ఎస్‌వీ యూనివర్సిటీ అధ్యక్షులు భైరపాక ప్రశాంత్, ఎస్‌ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయి కుమార్, బీఎస్‌ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు కమ్మర్‌పల్లి శివ మాట్లాడుతూ జూన్ 17న యూనివర్సిటీ పాలకమండలి "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్" నిర్మాణానికి 15 ఎకరాల భూమిని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయం దూరదృష్టి లోపంతో కూడుకున్నదని ఆరోపించారు. ఈ పాఠశాలను ఇతర ప్రభుత్వ భూములలో నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో విజిలెన్స్ అధికారులు చేపట్టిన సర్వే రిపోర్టును విడుదల చేసి, యూనివర్సిటీకి హద్దులు నిర్ణయించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ నాయకులు పోలబోయిన రాజు, డిఎస్‌ఎ జిల్లా కన్వీనర్ ఉప్పల శివ తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాల గుట్టలో లీకేజీలకు పరిష్కారం




**హనుమకొండ, కాశీబుగ్గ :** నగరంలోని 36వ డివిజన్, పుష్పాల గుట్టలోని పలు ప్రాంతాల్లో నల్లా లీకేజీల కారణంగా నీరు వృథా అవుతున్న సమస్యను సామాజికవేత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎల్.శ్రీనివాస్ గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆయన చొరవ తీసుకున్నారు. నీటి వృథాను అరికట్టడానికి సంబంధిత అధికారులను సంప్రదించి, వారికి లీకేజీల గురించి వివరించారు. ఆయన కృషి ఫలితంగా అధికారులు స్పందించి, లీకవుతున్న నల్లాలను సరిచేయించారు. దీంతో పుష్పాల గుట్ట వాసుల నీటి సమస్యకు తాత్కాలికంగానైనా పరిష్కారం లభించింది.

## జిల్లాలో చేపల వేటపై నిషేధం

**వరంగల్ వాయిస్, ములుగు:** ములుగు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదైనందున, గోదావరి పరివాహక ప్రాంతంలోని మత్స్యకారులు ఎవరూ కూడా గోదావరిలో చేపల వేటకు వెళ్లకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు నెం.186 /పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ తేదీ 25/11/1995 ప్రకారం, జూలై, ఆగస్టు మాసాలలో చేపల వేట నిషేధించబడింది. ఈ రెండు నెలలు చేపలు గుడ్లు పెట్టి పిల్లలు చేసే సమయం కాబట్టి, చేపలు వేటాడటం నిషిద్ధం. ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారి టి. సల్మాన్ ఈ విషయంపై మాట్లాడుతూ జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా మత్స్యకారులు ఎవరూ జలాశయాలు, చెరువులు, కుంటలు, వాగులలో చేపల వేటకు లేదా ఈతకు వెళ్లకూడదని తెలిపారు. అలాగే, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, సభ్యులకు ఆయన కీలక సూచనలు చేశారు. మీ సంఘం పరిధిలోని చెరువులు మత్తడి పోస్తున్నప్పుడు, మత్తడి పోసే ప్రాంతంలో ఎటువంటి సిమెంట్ దిమ్మెలు, ఇనుప జాలీలు, కర్రలు, వలలు పెట్టకూడదు. వీటిని ఏర్పాటు చేయడం వల్ల చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఒకవేళ ఏదైనా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారు లేదా మత్స్యకారులు ఈ ఆదేశాలను అతిక్రమించినట్లయితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని టి. సల్మాన్ స్పష్టం చేశారు.

## ఎరువుల ఫిర్యాదు సెల్‌ను ప్రారంభించిన కలెక్టర్




**వరంగల్ వాయిస్, జనగామ:** ఎరువులకు సంబంధించిన ఫిర్యాదుల కోసం జనగామ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు సెల్‌ను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరకు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువుల కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటే, వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. ఇందుకోసమే ఈ ఫిర్యాదుల సెల్‌ను ఏర్పాటు చేశామని, రైతులు 8977745512 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## బీసీ వ్యతిరేకి బీజేపీకి గుణపాఠం తప్పదు

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్:** బీసీలకు వ్యతిరేక వైఖరిని వీడనాడకుంటే బీజేపీకి తగిన గుణపాఠం తప్పదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో హెచ్చరించారు. బీసీలకు విద్య, ఉద్యోగ రంగాలలో మరియు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉభయ సభలలో ఆమోదించిన బిల్లులను గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించినా, పార్లమెంట్‌లో ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చకుండా కాలయాపన చేయడం బీసీలకు ద్రోహం చేయడమేనని ఆయన అన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బీసీల రిజర్వేషన్లపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోకుంటే బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. బీసీలందరూ రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపై నిలబడి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు ఐక్యంగా పోరాడాలని తాటిపాముల వెంకట్రాములు తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను జయప్రదం చేయాలి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆగస్టు 13న హైదరాబాద్‌లో జరగనున్న చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత పింఛన్ దారుల మహా గర్జన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చేయూత పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా నేటికీ అమలు చేయకుండా ప్రభుత్వం మోసం చేసిందని మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. పెంచిన పింఛన్ల విషయంలో ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ మౌనం పాటించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచిన పింఛన్‌ను అమలు చేయాలని, లేనిపక్షంలో పదవి నుంచి దించుతామని, "పెంచుతావా దిగుతావా" అంటూ ముఖ్యమంత్రిని హెచ్చరించారు. ఈ సమావేశంలో దివ్యాంగులు, వయోవృద్ధులు, వితంతువులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** దానాలన్నింటిలోకెల్లా అన్నదానం గొప్పదని సాయిబాబా మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ అన్నారు. సాయిబాబా జీవించి ఉన్నప్పుడు కూడా నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేవారని ఆయన గుర్తుచేశారు. గురువారం తమ చిన్న కుమారుడు హర్షిత్ జన్మదినం సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన దాతలు గంజి పెద్దిష్, మానస దంపతులను హరగోపాల్ అభినందించారు. ఆలయ పూజారులు మణిశర్మ, చందులతో కలిసి బాబా శేష వస్త్రాలు సమర్పించి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర ధర్మకర్తలు రాకం సదానందం, నిమ్మల శ్రీనివాస్, మందిర సిబ్బంది సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు. ప్రతి గురువారం మధ్యాహ్న హారతి అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ జరుగుతుందని నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించదలచిన దాతలు పూర్తి వివరాల కోసం మందిరంలో అందుబాటులో ఉండే సిబ్బందిని సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## వేలేరు పీహెచ్‌సీ ఆకస్మికంగా తనిఖీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య గురువారం వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) మరియు వెటర్నరీ మార్బిడిటీ క్లినిక్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌కు వెళ్తున్న శాంపిల్స్ సంఖ్యను, ఫార్మసీని, ఆసుపత్రి పరిసరాలను, ఓపీని పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ గ్రామంలో ఫీవర్ సర్వే, డ్రై డే కార్యక్రమాల తీరును పరిశీలించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు వేలేరు పీహెచ్‌సీ సిబ్బంది పర్యటిస్తున్న ప్రాంతాలను సందర్శించి, దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమలు, ఈగలు, ఆహార పదార్థాల ద్వారా మరియు వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నివారించడం ద్వారా ప్రజలు ఆర్థికంగా లాభపడతారని తెలిపారు. "జబ్బు వచ్చిన తర్వాత బాధపడటం కన్నా రాకుండా జాగ్రత్త పడటం చాలా మంచిది" అని ఆయన ఉద్ఘాటించారు. ఆసుపత్రిలో, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత మరియు పచ్చదనం పాటించాలని సూచించారు. ఈ తనిఖీలో వేలేరు పీహెచ్‌సీ వైద్య అధికారిణి డాక్టర్ మేఘన, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ కుమారస్వామి, వేలేరు గ్రామ పంచాయతీ సెక్రటరీ రవికుమార్, సిస్టర్లు కనకమ్మ, ఆశా కార్యకర్తలు శోభ, పద్మ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, నడికూడ:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్ పీసీ) ఆధ్వర్యంలో నడికూడ మండలంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నడికూడ మండల తహసీల్దార్ రాణికి వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి పంపాలని కోరారు. ఈ సందర్భంగా యూఎస్ పీసీ రాష్ట్ర నాయకులు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన జాప్యం చేస్తోందని, అందువల్ల సమస్యల పరిష్కారానికి యూఎస్ పీసీ మూడు దశల పోరాటానికి సిద్ధమైందని తెలిపారు. మొదటి దశ పోరాటంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ల ద్వారా వినతిపత్రాలు సమర్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. యూఎస్ పీసీ నాయకులు, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ మాట్లాడుతూ 2008 డీఎస్సీ కాంట్రాక్టు టీచర్లకు 12 నెలల వేతనాన్ని ఇవ్వాలి. సమగ్ర శిక్షలో కొనసాగుతున్న వెట్టిచాకిరి, శ్రమదోపిడీ విధానాన్ని రద్దుచేసి, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆగస్టు 1న జిల్లాలలో, 23న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. యూఎస్ పీసీ మండల నాయకులు శ్రీనివాస్, సుభాని, రవిందర్, కృష్ణంరాజు, విక్రమ్ గౌడ్, సత్యపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్టుల ఫోరం సభ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, పరకాల:** ఆగస్టు 12న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరగనున్న తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర సమావేశ కార్యక్రమ పోస్టర్‌ను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ భర్త సోదా రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి పెండెల సుమన్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చందల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్, నడికూడ మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు చుక్క సతీష్, జిల్లా నాయకులు పెండెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టెవాడ నూతన సీఐగా కరుణాకర్ బాధ్యతల స్వీకరణ



**వరంగల్ వాయిస్, మట్టెవాడ:** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మట్టెవాడ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా కరుణాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2007 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన కరుణాకర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎస్ఐగా పనిచేశారు. ఇన్‌స్పెక్టర్‌గా ఇంటెలిజెన్స్, సైబర్ క్రైమ్ విభాగాల్లో సేవలందించారు. అంతేకాకుండా, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, మహిళా పోలీస్ స్టేషన్‌లలో కూడా విధులు నిర్వర్తించారు.

## పులుకుర్తిలో డీపీఓ తనిఖీ



**వరంగల్ వాయిస్, దామెర:** పులుకుర్తి గ్రామ పంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలోని పారిశుద్ధ్య పనులను, గ్రామ పంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించారు. దామెర మండల ఎంపీడీఓ కార్యాలయ అధికారి ఎంపీఓ వి.రంగాచారి, పంచాయతీ కార్యదర్శి శ్రీను, కాంగ్రెస్ నాయకులు గన్ను వెంకటేశ్వర్లు, కారోబార్ జి.ఆనంద్ పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్:** అర్హులైన లబ్ధిదారులందరికీ, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయాలని బీజేపీ మానుకోట మాజీ అధ్యక్షులు ఓడ్డిరాజు రాంచంద్రరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులే కాకుండా ప్రజలు ఓటు వేస్తేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న విషయాన్ని మరవొద్దని ఆయన అన్నారు. ఇందిరమ్మ కమిటీ పేరుతో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇళ్లను కేటాయించడం సరికాదని హితవు పలికారు. గృహ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం 40 శాతం వాటాను భరిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు బానోతు గణేష్ నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రాయల రాంబాబు, వ్యాస లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్, బాసని నగేష్, హనుమంతు, రవి, కడవండ్ల వెంకన్న, అశోక్, సురేష్, రామ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో శాంతి భద్రతల పరిరక్షణ

◆ భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సాఆర్



**వరంగల్ వాయిస్, రేగొండ:** శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకమని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. బాలయ్యపల్లి గ్రామంలో పోలీస్ శాఖ ప్రోత్సాహంతో, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తొట్ల తిరుపతి యాదవ్ సహకారంతో రూ. 1.20 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి నేరాలు, దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు నిరోధిస్తాయన్నారు. ఒకవేళ నేరం జరిగినా, నిందితులను గుర్తించడంలో ఇవి పోలీసులకు ఎంతగానో సహాయపడతాయని తెలిపారు. నేర పరిశోధనలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన నొక్కి చెప్పారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో, దుకాణాల్లో, కాలనీల్లో, ఇళ్ల వద్ద ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అమావాస్య చండీ హోమం



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ:** కాశీబుగ్గలోని ప్రసిద్ధిగాంచిన రంగనాయక స్వామి దేవాలయంలో గురువారం అమావాస్య సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చండీ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్.వెంకట్రావు, రంగనాథ స్వామి దేవాలయం మాజీ అధ్యక్షులు వంగరి రవి, మాజీ కమిటీ సభ్యులు చిలుపూరి సురేష్, అంబి సుహాసిని, సుల్తానా సమ్మక్క, మౌటం శ్రీనివాస్, కోలా కవిత, కూరపాటి రోజా, మంచాల సృజన పాల్గొన్నారు. అలాగే, అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, గడ్డం భాస్కర్, బూర రాజేంద్రప్రసాద్, మామిడాల సతీష్, కట్టర్ చింతం రాజు, పిట్టల కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**వరంగల్ వాయిస్, పరకాల:** పట్టణంలో ఉపాధ్యాయ సంఘాలు తమ ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. జీఓ నం. 25 సవరణ: జీఓ నెం. 25ను సవరించాలి. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండాలని, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టుకు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యా సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యాశాఖ ఇన్‌స్పెక్షన్ నిబంధనలకు అనుగుణంగా పర్యవేక్షణా అధికారులను నియమించాలని కోరారు. గురుకుల పాఠశాలల టైమ్ టేబుల్‌ను శాస్త్రీయంగా సవరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలన్నారు.

## కాశీబుగ్గలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ:** వరంగల్ కాశీబుగ్గ చౌరస్తాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 19వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చిలువేరు పవన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ తొలి మేయర్, వరంగల్ మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి ఇక్బాల్, గోరంట్ల మనోహర్, పుల్ల రమేష్, బూషిపాక రవి, కంచ సంపత్, కలివేలు శేషు, చిమ్మని గోపి, కొడారి రవి, మంతెన అమ్రేష్, బానోతు కిరణ్ నాయక్, చెన్నూరి కిషోర్, రాజ్ కుమార్, వేముల బిక్షపతి, జక్కి యుగంధర్, శ్రీకాంత్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 27 న సాయిబాబా ఆలయంలో శిఖర కలశ ప్రతిష్ఠ



**వరంగల్ వాయిస్, మల్హర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం, ఎడ్లపల్లి గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ఈ నెల 27న ఆదివారం శిఖర కలశ ప్రతిష్ఠాపనోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి షిర్డీ నుండి ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ స్వామి కాశికానంద్‌జీ మహారాజ్ హాజరై శిఖర కలశ ప్రతిష్ఠాపన చేయనున్నారు. ముఖ్య అతిథులుగా షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ మాజీ సభ్యులు హేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్, వారి సతీమణి సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్ రానున్నారు. అనంతరం స్వామి కాశికానంద్‌జీ మహారాజ్ ఆధ్వర్యంలో సాయినాథుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ శిఖర కలశ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో సాయిబాబా భక్తులు తరలిరానుండటంతో, గ్రామస్తులు, నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శిఖర కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమం అనంతరం అన్నదానం కూడా నిర్వహించనున్నారు.

## వోడితల రాజేశ్వర్ రావుకు నివాళి



**వరంగల్ వాయిస్, హుజూరాబాద్:** హుజూరాబాద్ మండలం సింగాపూర్ ముద్దుబిడ్డ, మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వోడితల రాజేశ్వర్ రావు వర్ధంతి సందర్భంగా గురువారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. హుజూరాబాద్ నియోజకవర్గ కేంద్రం సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న వోడితల రాజేశ్వర్ రావు విగ్రహానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, శాయంపేట సర్పంచ్ ఆకనపల్లి సుజాత భద్రయ్య, మ్యాకమల్ల అశోక్, రామిడి సూర్య తేజరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సంధాని తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, దామెర:** హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం దామెర మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని పరిసర ప్రాంతాలను, విద్యార్థుల తరగతి గదులను, వారికి అందిస్తున్న భోజనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న బోధనపై ఆరా తీశారు. ఎంఆర్ఓ జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు, ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, వార్డెన్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను

## పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్



డిఫరెంట్ క్యారెక్టర్లు ఎంచుకుంటు వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకులో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత ప్లాన్ చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెంట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం. వాట్సాప్ కూడా వాడడం మానేశాను. ఇప్పటికి సంవత్సరం దాటింది.. సాదా మొబైల్ వాడుతున్నాను. సినిమాలకు సంబంధించిన కమ్యూనికేషన్ మొత్తం ఈమెయిల్ ద్వారానే జరుగుతుంది' అని అన్నారు.




# పవన్ వీరవిహారం
# హరిహర వీరమల్లు

### ఆకట్టుకున్న పవన్ నటన

పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే. సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ– సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా పన్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలితో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు?హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి.శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి. ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు–గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు–, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీర్ఘకాలంపాటు– సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. మురళీశర్మ, సచిన్ ఖేడ్కర్, సత్యరాజ్ తదితరులు అలవా–టైన పాత్రల్లో కనిపిస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు. సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం. నేపథ్య సంగీతంతో సినిమాకి ప్రాణం పోశారు. సంగీతంతోనే హీరోయిజాన్ని పతాక స్థాయిలో నిలబెట్టారు. 'జనం మెచ్చే సైనికుడు అవుతాడు... జనసైనికుడు అవుతాడు', 'పాలించేవారి పాదాలే కాదు, తల కూడా కనిపించాలి' అంటూ పవన్ రాజకీయ జీవితం, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఇందులో మాటలు రాశారు సాయిమాధవ్ బుర్రా అండ్ కో. మొత్తంగా పవన్ అభిమానులు కోరుకున్న విధంగా చిత్రం ఉందనడంలో సందేహం లేదు.

# దాడిచేసిన వారిని వదలొద్దు

రిసిప్షనిస్ట్‌పై దాడిపై జాన్వీ స్పందన

మహారాష్ట్రలోని కళ్యాణ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. 25 ఏళ్ల రిసెప్షనిస్ట్ సోనాలి కలసార్‌పై గోకుల్ రాం అనే వ్యక్తి దారుణంగా దాడి చేశాడు. . వైరల్ అయిన సీసీటీవీ ఫుటేజీలో, గోకుల్ రాం రిసెప్షనిస్ట్‌ను కాలుతో తన్ని, ఆమె జుట్టు పట్టుకుని లాగి, నేలకేసి కొట్టడం స్పష్టంగా కనిపించింది. అక్కడే ఉన్న కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, అతను తన దాడిని కొనసాగించాడు. ఈ దాడిలో రిసెప్షనిస్ట్‌కు తీవ్ర గాయాలవడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అతడిపై పోలీసు కేసు నమోదు కాగా పలువురు ఈ ఘటనపై స్పందిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై నటి జాన్వీ కపూర్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జాన్వీ రాసుకోస్తూ.. ఇలాంటి వ్యక్తులు కచ్చితంగా జైలులో ఉండాలి. అసలు ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా ఎలా సమర్థిస్తారు? ఎదుటి వ్యక్తిపై చేయి చేసుకోవడానికి వారికి ఎంత ధైర్యం? మానవత్వం లేకుండా ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన వారికి కనీసం పశ్చాత్తాపం, అపరాధ భావం కూడా ఉండవా? ఈ ఘటనను తీవ్రంగా ఖండిరచి, నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే అది మనందరికీ నిజంగా సిగ్గుచేటు–. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే! అంటూ జాన్వీ పోస్టు చేసింది.



# చిన్న సినిమా సైయారా ... పెద్ద విజయం




బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటు–వంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు–, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు– చిత్రబృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'సైయారా' టీ–మ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.

# ఉగ్ర గోదావరి

**పరివాహక ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన**

**ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలంటూ ఆదేశం**



**వరంగల్ వాయిస్, ములుగు :** గోదావరి ఉగ్ర రూపం దాల్చింది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. సూచించారు. గురువారం ఏటూరు నాగారం మండలంలోని దొడ్ల, కొండాయి బ్రిడ్జి వద్ద గోదావరి వరద ఉధృతిని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద ఉధృతి పెరిగిందని, తాత్కాలిక రోడ్డు కొట్టుకు పోయిందని తెలిపారు. కొండాయి గ్రామ ప్రజల అవసర నిమిత్తం నిత్యావసర సరుకులు, వైద్యాధికారులను అందుబాటులో ఉంచామన్నారు. అత్యవసర పనుల కోసం ఒక బోటును అందుబాటులో ఉంచామన్నారు. అదనంగా రెండు బోటులు తెప్పించనున్నట్లు వెల్లడించారు. దీనితోపాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో రెండు బోట్లను సమకూర్చుకున్నామని అదేవిధంగా ఎన్డీఆర్ఎఫ్ టీంతో పాటు నాలుగు బోట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సాయం కోసం కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 ఏర్పాటు చేశామన్నారు. ఇందులో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారీగా అందుబాటులో ఉంటారన్నారు. వరద ఉధృతి ఎక్కువైతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ నాగరాజు, తహసిల్దార్ జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
- **కలెక్టరేట్ లో తహసీల్దార్లతో సమీక్ష**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భూ భారతి రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో తహసీల్దార్ లతో భూ భారతి, రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ సత్వరమే వాటిని ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. రెవెన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, కలెక్టరేట్ ఏఓ విశ్వ ప్రసాద్, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

### ఆరోగ్య జిల్లాగా మార్చాలి..

వరంగల్ ను ఆరోగ్య జిల్లాగా మార్చాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు. గురువారం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు జిల్లాలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల వివరాలు తెలుసుకొని వారు చేయు ఆరోగ్య కార్యక్రమాలపై విపులంగా చర్చించి తగిన సూచనలు చేశారు. ముందుగా ఆర్ బీఎస్ కే సిబ్బంది అందించే సేవలపై మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలో అంగన్వాడి సెంటర్ లలో పిల్లలకు వైద్య పరీక్షలు చేసి వారికి ఆరోగ్యంపై తగిన అవగాహన కల్పించాలన్నారు. కిషోర్ బాలబాలికలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించి వారిలో ఉన్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలన్నారు. వైద్యాధికారులు ప్రతి శనివారం పాఠశాలను సందర్శించి పిల్లలకు స్ఫూర్తి కార్యక్రమంపై అవగాహన కల్పించి వారిని మానసికంగా మంచి పౌరులుగా తయారు చేయడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులకు గుర్తించి వారికి తగిన చికిత్సలు అందించి ఆరోగ్యంపై అవగాహన, పౌష్టిక ఆహారం తీసుకునేట్లు ప్రోత్సహించాలన్నారు. టీ హబ్ లో నిర్వహించే పరీక్షలు సకాలంలో చేరవేసి వ్యాధులకు అనుకూలంగా చికిత్స అందించాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందేటట్లు అవగాహన కల్పించి సేవలు పెంచాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మోహన్ సింగ్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్ స్వరూప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, బస్తీ దవాఖాన డాక్టర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఫిజియోథెరపీ డాక్టర్ నరసింహారెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డీపీఓ అర్చన, డీడీఎం నిఖిల్ రెడ్డి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్తలో.. చెతేత్తే ఆటో

- **ఖమ్మంలో మూలుగుతున్న డోర్నకల్ ఆటో**
- **రిపేర్ కోసం వెళ్లి రెండేళ్లుగా అక్కడే**
- **అసలు ఉందా.. అమ్ముకున్నారా అని ప్రజల డౌట్**
- **అనారోగ్యం పాలైన ఆటో మౌన లేఖ**

వరంగల్ వాయిస్, డోర్నకల్ : అమ్మా చెత్తబండి వచ్చింది.. చెత్త వేయండి.. తడి, పొడి చెత్త వేరుచేసి ఇవ్వండి.. రావాలి రావాలి త్వరగా రావాలి.. బండి వెళ్లిపోతుంది.. అంటూ ఉదమే ఇంటి ముందుకు రావాల్సిన ఆటో రెండు ఏండ్లుగా ఆనారోగ్యానికి గురై షెడ్ కే పరిమితమైంది. ట్రిట్మెంట్ కోసం డోర్నకల్ నుంచి ఖమ్మం తీసుకెళ్లిన ప్రయోజనం చేకూరలేదు. ముగ్గురు మున్సిపల్ కమిషనర్లు మారినప్పటికీ ఆటో ఇంకా వెంటిలేటర్లపైనే ఉంది. చివరి క్షణాలు లెక్కపెడుతున్న ఆటో మున్సిపల్ ఆధికారులకు తన మౌనరోదన తెలుపుతూ రాసిన లేఖ..

డోర్నకల్ పట్టణ ప్రజలకు.. మున్సిపల్ కమిషనర్ కు.. హెల్త్ ఇన్స్పెక్టర్ కు, చెత్తకుప్పల సాఫ్ చేసే సిబ్బందితోపాటు వీరిని పర్యవేక్షించాల్సిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో గారికి నమస్కరించి తెలుపునది.. ఆర్యా..!

నేను డోర్నకల్ చెత్త ఎత్తే ట్రాక్టరును. తమకు విన్నవించునది ఏమనగా.. 2022– 23వ సంవత్సరంలో సుమారు రూ.21లక్షలు వెచ్చించి మూడు చెత్త ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. అందులో నేను ఒక దానికి. అమ్మ చెత్తబండి వచ్చింది.. చెత్తిండమ్మ అంటూ ఊదరగొట్టిస్తూ నన్ను పట్టణ వీధులు తిప్పారు. ఓ సంవత్సరం కాలం పాటు డోర్నకల్ పట్టణంలో ఉన్న చెత్తను ఎత్తి నా ఈపుపై వేయగా వాటిని అమ్మపాలెం సమీపంలోని డంపింగ్ యార్డ్, మున్నేరు సమీపంలోని డంపింగ్ యార్డ్ లకు తరలించేందుకు బాధ్యతగా విధులు నిర్వహించాను. సరిగ్గా ఏడాది తర్వాత కడుపులో, కాళ్లు, (ఇంజన్ బాటమ్) అనారోగ్యం సోకగా మెరుగైన వైద్య చికిత్స కోసం ఖమ్మంలోని సారధి నగర్, ఎఫ్సిఐ గోడౌన్ వద్ద ఉన్న రిపేరింగ్ షెడ్డుకు తరలించారు. అక్కడ ఓ మెకానిక్ నన్ను క్షుణ్ణంగా పరిశీలించి నా ఒంట్లోని పాట్లు పాడైపోయాయని వాటిని చికిత్స చేసేందుకు సుమారు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా డోర్నకల్ వెళ్లి మున్సిపాలిటీ అధికారులకు విశయం తెలియజేసి అక్కడి నుంచి డబ్బులు తీసుకువచ్చి మరమ్మతులు చేసుకొని తీసుకువెళ్తానని హామీ ఇచ్చి నన్ను అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని అధికారులకు తెలుపగా అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ అధికారి నన్ను పట్టించుకోలేదు. గత రెండెళ్లుగా ఎండకు ఎండి, వానకు తడిసి, చలికి వనికి నేను మరింత పాడైపోయాను. మున్సిపాలిటీ అధికారులు కానీ వారిని పర్యవేక్షించాల్సిన జిల్లా కలెక్టర్ కూడ షెడ్డుకే పరిమితమైన నన్ను కనీసం పలకరించే వారు కూడా కరువయ్యారు. దీంతో నేను ఖమ్మంకే పరిమితం అయిపోయాను. దయామయులైన రాష్ట్ర సీఎండీ అధికారులు, మున్సిపల్ మంత్రి బాధ్యత తీసుకొని సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి నన్ను త్వరగా బాగుచేసి డోర్నకల్ కి తీసుకెళ్లాలని కోరుతున్నాను.

మీ రాకకై ఎదురుచూస్తూ .. సదా మీ సేవలో..

**ఇట్లు...**

**చెడిపోయిన.. చెతేత్తే ఆటో**

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**వర్షాలపై మంత్రి సురేఖ ఆరా**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులుగా విపరీతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్, అన్ని విభాగాల ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాలు జారీ చేశారు. గ్రేటర్ వరంగల్ తో పాటు జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్నందున వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలోని ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com